بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ     نَحْمَدُهٗ وَنُصَلِّى عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ     وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih vth 19.08.2016 (Telugu)**

**స్వంత ప్రజలు, బయటి ప్రజలు భావించిన సభ ఆధ్యాత్మిక వాతావరణ స్థితిగతుల ప్రభావములను అల్లాహ్ తఆలా సదా కొనసాగించుగాక! ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత ఇస్తామని మనము చేసిన ప్రతిజ్ఞ మనపై ప్రభావము చూపిన విషయములను ఎల్లప్పుడు తమ జీవిత భాగములుగా చేసుకుంటామని అల్లాహ్ ఆలాతో చేసిన వాగ్దానము ప్రకారము అతని ఆస్థానములో మోకరిల్లుచు శాశ్వతముగా అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపువారమగుదుము గాక!**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 19.08.2016 తేదీన హదీఖతుల్ మహ్దీ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

అల్లాహ్ తఆలా కృపానుసారము గత వారము అహ్మదియ్య జమాఅత్ ఇంగ్లాండ్ వార్షిక సభ నిర్వహించబడెను. ప్రపంచ పరిస్థితుల వలన రక్షణ పరంగా, శాంతి పరంగా సభ నిర్వహణ గురించి అనేక వ్యాకులతలు యుండెను. అయినను ఎంతో ఉన్నత రీతిలో మూడు రోజులు గడిచినవి, సభ ముగిసినది. అల్‌హందులిల్లాహ్. అల్లాహ్ తఆలా ఇక ముందు కూడ అన్ని రకాల ఇబ్బందులు, నష్టముల నుండి జమాఅత్‌ను రక్షించుగాక! స్వంత ప్రజలు, బయటి ప్రజలు భావించిన సభ ఆధ్యాత్మిక వాతావరణ స్థితిగతుల ప్రభావములను అల్లాహ్ తఆలా సదా కొనసాగించుగాక! ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత ఇస్తామని మనము చేసిన ప్రతిజ్ఞ మనపై ప్రభావము చూపిన విషయములను ఎల్లప్పుడు తమ జీవిత భాగములుగా చేసుకుంటామని అల్లాహ్ ఆలాతో చేసిన వాగ్దానము ప్రకారము అతని ఆస్థానములో మోకరిల్లుచు శాశ్వతముగా అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపువారమగుదుము గాక! అల్లాహ్ తఆలా శుభముల వర్షము ఎలాగైతే మనపై కురుస్తున్నదో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు ఇవ్వబడిన అనేక శుభవార్తలను ఎలాగైతే పూర్తి చేయుచున్నాడో అవి మన ఏదేని తప్పిదముల, అసమర్థత, అనర్హత వలన మన జీవిత భాగములు కాకుండా పోకూడదని మనము సదా దుఆలు చేయవలెను. ఇట్లు దుఆ చేయవలెను. ఓ అల్లాహ్! సత్కార్యముల శక్తి నీతోటే లభించును. వాటిని కొనసాగించు శక్తి కూడ నీ తోటే లభించును. మేము మా లోపములను నీ అనుగ్రహముతోనే జయించగలము. మా చిన్న ప్రయత్నములలో కూడ ఎల్లప్పుడు శుభములు కురిపించుము. నిన్ను సదా గుర్తు చేసుకునే, నీకు కృతజ్ఞులుగా యుండే దాసులలో మమ్ము చేర్చుము. అల్లాహ్ తఆలా కృతజ్ఞతలు తెలిపే దాసులుగా యుండుచు, అల్లాహ్ తఆలా ఈ ప్రకటన لَئِنْ شَكَرْتُمْ لَأَزِيْدَنَّكُمْ (ఇబ్రాహీమ్:8) అనగా మీరు కృతజ్ఞత తెలిపినచో నేను తప్పక పెంచెదను. మీరు కృతఘ్నుత తెలిపినచో నిశ్చయముగా నా శిక్ష చాలా కఠినమైనదని మీ పోషకుడు ప్రకటించెను.

అల్లాహ్ తఆలా కృపానుసారము సభ పనులు సభ కంటే చాలా ముందుగానే ప్రారంభమగును. ఈ పనులు చేయుటకు, శ్రమదానము కొరకు యువకులు, బాలలు, పెద్దలు తమను తాము సమర్పింతురు. ఎంతో శ్రమతో, వినమ్రతతో ప్రజలు శ్రమదానము చేస్తారు, అనంతరం సభలో డ్యూటీలు కూడ ఇస్తారు. గత సం॥ కూడ యువకులు కెనడా నుండి శ్రమదానం కొరకు వచ్చియుండిరి. ఈ సం॥ అమెరికా నుండి యువకులు శ్రమదానం కొరకు వచ్చిరి. కనుక ఇప్పుడీ శ్రమదాన కార్యము కూడ అంతర్జాతీయ స్థాయికి ఎదిగినది. ప్రపంచములోని వివిధ దేశముల నుండి సేవకులు వస్తారు. అమెరికా యువకులలో అధికులు సభ కంటే ముందే పనులు చేసినారు. కెనడాకు చెందిన 150 మంది కంటే అధిక యువకులు సభ తరువాత వైండ్‌అప్ పనులు చేసినారు. అల్లాహ్ తఆలా వీరందరికి గొప్ప ప్రతిఫలము నొసంగుగాక! శ్రమదానము చేసిన, డ్యూటీలు ఇచ్చిన ఇంగ్లాంగ్ యువకులు, బాలలు కూడ మన కృతజ్ఞతలకు అర్హులే. వారు కూడ చాలా కష్టపడి పని చేసినారు. ఎల్లప్పుడు చేయుదురు.

ఇంగ్లాండ్ కు చెందిన సుమారు ఆరు వేల అమ్మాయిలు, అబ్బాయిలు, స్త్రీ, పురుషులు సభకు వచ్చిన అతిథుల సేవలో నియమించబడిరి. ఇంత పెద్ద సంఖ్యలో సేవకులను అందించుట ఇదంతయు అల్లాహ్ తఆలా

అనుగ్రహమే. మరుగుదొడ్ల పరిశుభ్రత నుండి భోజనము వండుట, భోజనము వడ్డించుట, సభా ప్రాంగణములోని వివిధ పనులు సెక్యూరిటి, పార్కింగ్, ఇతర వసతులు కల్పించుచు, వాటిని మరల ఒక చోటకు చేర్చుట వంటి పనులు ఎంతో నైపుణ్యత, ప్రణాళికాబద్ధంగా చేస్తారు. మనకు ప్రపంచములో ఇటువంటి దృశ్యములు ఎక్కడా కనిపించవు. కనుక ఈ సేవకులు మన హృదయపూర్వక కృతజ్ఞతలకు ఎంతో అర్హులు. ఇలా సేవకులు, పనులు చేయువారు, వాలంటీర్లు కూడ అల్లాహ్ తఆలాకు కృతజ్ఞులుగా యుండవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అతిథులకు సేవలు చేయుటకు వారిని అనుగ్రహించెను. గతము కంటే అధికముగా వారికీ సేవ చేయు అనుగ్రహము లభించాలని వారు దుఆ చేయవలెను. ఈ బాలలు, యువకులు, వృద్ధులు పనులు చేయుచు ఎలా తమను ప్రభావితం చేసినారో బయటి నుండి వచ్చిన అతిథులు ఆశ్చర్యము వ్యక్తపరచినారు. అతిథులైన పలువురి అభిప్రాయములను ప్రస్తావించెదను.

సభా కార్యక్రమాలు, పనులు చేయువారు కూడ మౌనముగా ప్రచారము చేయుచుందురు. మనము లిటరేచర్ పంచి పెట్టుట లేదా ఇతర సాధనాల ద్వారా చేసినదాని కంటే అనేక రెట్లు ఎక్కువ యుండును. **బేనిన్ రక్షణ మంత్రి సభలో పాల్గొన్నారు**. వారిట్లనిరి. నేను ఈ సభలో పాల్గొనడంతో శాంతి, ప్రేమ దూతలను కలిసే అవకాశము పొందినాను. ప్రతి బాలుడు ఇతరులతో చిరునవ్వుతో కలిసినట్లు కనిపించెను. ఒకరికి ఇతరుల భాష తెలియకున్నను స్వాగతం చెప్పేవారు. అతిథుని భాషలో ఏదో ఒకటి మాట్లాడుటకు ప్రయత్నించేవారు. నిజమైన సోదరభావమునకు వార్షిక సభ ఒక గొప్ప ప్రతీక. నిజమైన మనశ్శాంతికి నిలయమని నేనీ సభను కీర్తించెదను. ఈ సభలో పాల్గొను ప్రతి బాలుడు, వృద్ధుడు త్యాగము చేసి ఇతరుల విశ్రాంతికి ప్రాధాన్యతనిచ్చెను. ఇంకను వారిట్లనిరి. ఈ మీ సభ నాకు ఒక విద్యా సంస్థ స్థాయి కలిగినది. ఇక్కడి నుండి ఎంతో నేర్చుకొన్నాను. ఇంత పెద్ద సభలో ఎవరైనా తోపులాటకు గురైనట్లు నేను చూడలేదు. ప్రతి విషయము వ్యవస్థ, పద్ధతితో కొనసాగుచుండెను. డ్యూటిలో యున్న ప్రతి చిన్నా పెద్దా అతిథుని అవసరాలను పూర్తి చేయుటలో నిమగ్నమైనట్లు చూచి నేను చాలా ఆశ్చర్యానికి లోనైనాను. ఏదేని వస్తువు గురించి సూచనప్రాయంగా తెలిపినా అది అందుబాటులో లేనిచో వెంటనే కొనుగోలు చేసి ఇచ్చుటకు ప్రయత్నించేవారు. అన్నిటి కంటే పెద్ద విషయము సభికుల రక్షణకు చేసిన ప్రభావిత గొప్ప ఏర్పాట్లే. రక్షణ పరంగా ఉత్తమ ఏర్పాట్లు చేయబడెను. ఏదేని నిపుణుల బృందం దీనిని ఏర్పాటు చేసినదని అనిపించెను. వాస్తవానికి నాకక్కడ పోలీస్ లేదా ఆర్మీ వ్యక్తులు కనిపించలేదు. ఇంకను వారిట్లనిరి. ఏర్పాట్ల వెనుక గల రహస్యమేమిటని తెలుసుకొనుటకు నేను ప్రయత్నించినాను. ఫలితముగా నేను తెలుసుకున్నదేమనగా వీరు ఒక్క ఖిలాఫత్‌ను విశ్వసించువారు. అందుకే ప్రతి త్యాగమునకు సిద్ధమైన జాతి వలె వీరు సన్నద్ధమైనారు.

బేనిన్ నుండే మరో జర్నలిస్ట్ (పత్రికాకారులు) వచ్చి యుండిరి. వారిట్లనిరి. ఈ సభ గొప్ప ఏర్పాట్ల గురించి ఎవరికైనా చెప్పబడినచో తాను స్వయముగా తన కనులతో చూడనిదే అతడు నమ్మలేడు. మీ సభలో పాల్గొని నాకు ఆశా కిరణం లభించినది. నేడు ప్రపంచములో నలు వైపులా స్వలాభముల కొరకు అశాంతిని రగిలించుచున్నారు. కాని మీ సభలో తమ గురించి ఆలోచించకుండా నవయువకులు, బాలలు ఇతరుల సేవ చేయుటకు హాజరై, సిద్ధముగా యున్నవారిని చూచిన తరువాత ఈ నవయువకులతో, బాలలతో ఒక క్రొత్త ప్రపంచము జన్మించును. ఇందులో స్వార్థము యుండదు, ఇతరుల సేవే గొప్ప ఉద్దేశముగా యుండును. ఈ గొప్ప విద్యతో నేడు ఇస్లాం అహ్మదియ్యత్ ఒక నూతన దర్పణం వలె యున్నది. ఇది ఇస్లాం అందమైన చిత్రమును ప్రపంచానికి చూపును. నేనొక పత్రికాకారునిగా ప్రపంచములోని అధిక ప్రదేశములలో పర్యటించినాను. సవూది అరబ్‌లో హజ్ ఏర్పాట్లను కూడ చూచితిని. ఈరాన్‌లో పెద్ద పెద్ద సమావేశములలో పాల్గొన్నాను. యు.ఎన్.ఓ. ఆధ్వర్యములో కూడ పెద్ద పెద్ద కాన్ఫరెన్స్‌లలో పాల్గొన్నాను. కాని ఇంత అద్భుత ఏర్పాట్లను ఎక్కడా చూడలేదు. దీని ముఖ్య కారణము నిస్వార్థముగా, ప్రేమించు, మానవత్వమును గౌరవించు, అనుక్షణం సేవకు సిద్ధముగా యుండే నవయువకులు, బాలలు, వృద్ధులే. వీరికి వీరి ఖలీఫా మార్గదర్శనము సదా అందుచున్నది. వాస్తవానికి నేను నా హృదయ స్థితిని పదాలలో చెప్పలేక పోవుచున్నాను. జీవితములోని ప్రతి విభాగానికి చెందిన వారు చిరునవ్వుతో, హాస్యముతో అతిథులకు సేవలు చేయడం అను విషయము నాకు చాలా ఆశ్చర్యము కలిగించుచున్నది. వీరిలో ప్రతి ఒక్కరు ఒకే స్ఫూర్తితో ఇతరుల విశ్రాంతి కొరకు రాత్రింబవళ్లు శ్రమించునట్లు కనిపించినందున వీరిలో ఎవరు ధనికులో ఎవరు బీదవారో తెలుసుకొనుటలో నేను విఫలమైనాను. ఎమ్.టి.ఏ. ఏర్పాట్లు కూడ నన్ను ఆశ్చర్యానికి గురి చేసినవి. నేను బేనిన్‌లో

జాతీయ టి.వి.కి డైరెక్టర్‌గా సేవలందించినాను. టి.వి.ప్రత్యక్ష ఏర్పాట్లలో ఇంత గొప్ప ఏర్పాట్లను నేను నేటి వరకు చూడలేదు. మీ వద్ద ఎమ్.టి.ఏ. ద్వారా ఉపన్యాసముల అనువాదమునకు గల ఏర్పాట్ల ప్రకారము యు.ఎన్.ఓ.లో కూడ ఇన్ని భాషలలో ప్రత్యక్ష్య అనువాదములు జరగవు. ఈ సభలో ప్రతి వ్యక్తి తమ భాషలో ప్రత్యక్ష్యముగా ప్రసంగముల అనువాదము విని తన దేశములోనే, తన భాషలోనే, తన జాతిలోనే సభ జరుగుచున్నట్లు భావించును. విశ్వాసమునకు ఇతర సర్వాంశముల కంటే అధిక ప్రాధాన్యత ఇవ్వవలెననే విషయమును నేను అహ్మదియ్యత్‌లో నేర్చుకున్నాను. సత్యమేవ జయతే. శక్తివంతుడు సదా శక్తి కలిగియుండడు. ఈ సభలో పాల్గొన్నందున ఎవరైనా ఆచరించదలచినచో దేవునితో కలిపే మార్గము నేడు కూడ యున్నదని నేను చెప్పగలను.

కొంగోకన్షాసాలోని ఒక రాష్ట్ర అటార్నీ జనరల్ కూడి పాల్గొనిరి. వారిట్లనిరి. నేను 25 సం॥ల నుండి న్యాయమూర్తిగా పని చేయుచున్నాను. నేను సభను సూక్ష్మ దృష్టితో పరిశీలించినాను. ఐక్యత లేనంత వరకు కేవలం ధనముతోనే ఏమి చేయలేమనే నిర్ణయానికి నేను వచ్చినాను. మీరొక శరీరము వలె మారినచో సర్వము సాధ్యమే. సభ సేవకులు ఒక శరీరవము వలె మారినందున అసాధ్యమును సుసాధ్యము చేసిచూపినారు. అరణ్యమును అన్ని వసతులు గల నివాస స్థలముగా మార్చివేసినారు. పరిశుభ్రమైన మరుగుదొడ్లు, నివాస గుడారాలు, అన్ని భాషలలో ప్రసారమగుచున్న రేడియో, టి.వి. స్టేషన్లు. వివిధ దేశముల నుండి వచ్చిన ధనికులు, బీదలు, పెద్ద పెద్ద పదవిదారులు, రాజకీయ వేత్తలు, విద్యావేత్తలు, మేధావులు అందరు ఏకమై పని చేసినారు. సుమారు 40 వేల అతిథుల భోజనము, ఇతర అవసరాలను పూర్తి చేయుట సులభమైన పని కాదు. కాని ఈ పనిని సుమారు ఆరు వేల సేవకులు ఎలాంటి అల్లరి, ఆందోళన, పీడనము లేకుండా సంతోషముగా చేయుచుండిరి. ఈ సేవకులలో 3 సం॥ల నుండి 80 సం॥ల వయసు గల వారుండిరి. అనగా బాలలు కూడ, వృద్ధులు కూడ యుండిరి. ఈ సేవకులు ఇతరులకు సేవ చేసి ఆనందము పొందుచుండిరి. నేను ప్రతి చోట ఆప్యాయత, ప్రేమానురాగమునే చూచినాను. అహ్మదియ్య జమాఅత్ ఎంతో ప్రభావిత రూపంలో పని చేయుచున్నందున ఇది ఎన్నడు విఫలం కాదని నేను భావించుచున్నాను. ఇన్ షా అల్లాహ్. జమాఅత్‌ను దగ్గరి నుండి చూడగలరు, తద్వారా మొత్తము మీరు స్వయముగా అర్థము చేసుకోగలరని నేను అందరిని కోరదలచినాను. సభలోకి రాగానే మొదటి అర గంట అపరిచిత్వమును భావించినాను. ఆ తరువాత ప్రజలు తమంతట తామే వచ్చి నాతో కలిసినారు. మా మధ్య పరస్పరం సంవత్సరాల కొద్ది పరిచయం యున్నట్లు అనిపించుచుండెను. ఇది కూడ సభకు చెందిన ఒక అందమే. హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి. సభలో పని చేయువారు మాత్రమే ఇతరులను ప్రభావితం చేయక సభలో పాల్గొను వారు కూడ ప్రభావితం చేయుదురు. ఒక మౌన ప్రచారము దీని ద్వారా జరుగును. డ్యూటీలు చేయు వారు కూడ అల్లాహ్ తఆలాకు కృతజ్ఞులుగా యుండవలెను. ఎందుకనగా వారు తమ కర్మలతో ఇస్లాం సందేశము అందించుచున్నారు. ముస్లిమేతరులను ప్రభావితం చేయుచున్నారు. అల్లాహ్ తఆలా శుభములకు వారసులగుచున్నారు. ఈ విధముగా అక్కడ తమ ద్వారా మౌన ప్రచారము చేయించుచున్నందున పాల్గొను అహ్మదీయులు కూడ అల్లాహ్ తఆలాకు కృతజ్ఞులుగా యుండవలెను.

నైజేరియా అధ్యక్షుల ధార్మిక విషయముల ప్రత్యేక సలహాదారులు కూడ ఈ సంవత్సరం సభలో పాల్గొనిరి. వారిట్లనిరి. దాదాపు నేను సంవత్సరం మొత్తం ప్రయాణము చేయుచు ధార్మిక సమావేశములలో పాల్గొంటాను. కాని నేనిప్పటి వరకు ఇటువంటి ఆధ్యాత్మిక దృశ్యమును చూడలేదు. సభలో పాల్గొన్నందున ఆకాశము నుండి కాంతి దిగుచున్నట్లు నేను భావించుచుండిని. బైఅత్ దృశ్యమును చూచి నేను బైఅతె రిజ్వాన్‌లో పాల్గొన్నట్లు అనిపించినది.

జాపాన్ నుండి ప్రఖ్యాత స్కాలర్, వ్యవసాయ శాఖ అధ్యక్షులైన ఒక మిత్రులు ఇయోమా యూసుఫ్ గారు పాల్గొని, ఇట్లనిరి. అహ్మదీ నవయువకుల, బాలల సేవా స్ఫూర్తి అభినందించదగ్గది. ఉచితముగా ఇటువంటి సేవలు చేయు నవయువకులు నేడు ప్రపంచములోని ఏ జాతిలో కూడ అరుదుగా యున్నారు. ఈ దృశ్యము కేవలం జల్స సాలానాలో మాత్రమే కనిపించుచున్నది. ఒక చోట నవయువకులు పరుగులు తీయుచు భోజనము తినిపించుటకు కలత చెందుచున్నారు, ఇంకొక చోట అతిథులను తీసుకరావడానికి వాహనముల ఆలోచనలో యున్నారు. మరో ప్రక్క బాలలు నీరు త్రాగించుచున్నారు. మరొక చోట పెద్ద వయస్కులు వివిధ కార్యములలో నిమగ్నమైయున్నారు. అహ్మదియ్యత్ వర్తమానము కూడ ఉజ్వలముగా భవిష్యత్తు కూడ ఉజ్వలముగా యున్నదని ప్రత్యేకంగా బాలల ఉత్సాహము సూచించుచున్నది. ఇన్ షా అల్లాహ్.

యుగాండా వైస్ ప్రెసిడెంట్ ఎడ్వర్ట్ సికాందీ గారు వచ్చిరి. వారిట్లనిరి. నన్ను సభా ప్రాంగణములో

త్రిప్పబడగా వీరందరు ఉచిత సేవకులని చెప్పినప్పుడు నేను ఎంతో ఆశ్చర్యానికి గురైనాను. సెక్యూరిటీ వారిని చూచి ఇతరులు సేవకులు కావచ్చును కాని వీరికి మాత్రము నిస్సందేహముగా డబ్బులు చెల్లించుచున్నారు కదా అని అడగగా ఇక్కడ పని చేయుచున్న వారందరు ఉచితముగా చేయుచున్నారని చెప్పబడగా ఎంతో ప్రభావితమైనారు. నేను నా జీవితములో ఎన్నడు ముస్లిముల ఇంత పెద్ద సమూహమును చూడలేదు. ఇక్కడ అందరు శాంతియుతంగా యుంటున్నారు. ప్రజల హతమార్చి, ఇతరులను బాధించుతారని నేను ముస్లిముల గురించి వినియుంటిని. యుగాండాలో కూడ ముస్లిములు పరస్పరం జగడమాడుదురు. కొన్ని సందర్భాలలో ప్రభుత్వము జోక్యము చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడును. కానిప్పుడు నిజమైన ముస్లిములు ఎవరో, ఇస్లాం బోధన శాంతి భద్రతలు గలదని నాకు తెలిసినది.

సాధారణముగా పాల్గొన్న ప్రతి అహ్మదీయుని కొరకు విశ్వాసపరంగా, ఆచరణపరంగా సభ కారణమగును. సభలో ప్రతి ఒక్కరు తమ సంస్కరణ వైపు కూడ శ్రద్ధ వహించును. అధికులు ఇతరులను కూడ ప్రభావితం చేయుదురు. సభ కేవలం సంస్కరణ వరకు మాత్రమే పరిమితం కాదు. ఇప్పుడిది ఎంతో విశాలతను సంతరించుకున్నది. జల్సా సాలానా ఇప్పుడు అహ్మదియ్యత్ నిజమైన ఇస్లాం ప్రచారమునకు క్రొత్త క్రొత్త మార్గములను తెరుచుచున్నది. అసలు పెద్ద ఉద్దేశము జమాఅత్ సభ్యుల సంస్కరణే. కాని ఇతరులు ఇక్కడికి రావడంతో ప్రచార నూతన మార్గములు తెరుచుకొంటున్నవి.

బెల్జియం నుండి ఒక మహిళ ఫాతిమా దయాలూ గారు తమ ఇద్దరు పిల్లలతో సభలో పాల్గొన్నారు. పిల్లలతో కలిసి బైఅత్ కూడ చేసినారు. వారిట్లనిరి. నాకు నా భర్త జమాఅత్‌ను పరిచయం చేయించిరి. నేను జమాఅత్ గురించి ఒక సందేహములో యుంటిని. అహ్మదియ్య జమాఅత్ కూడ ఇతర వర్గముల వలె ఒక వర్గమని ఒకరనేవారు. వీరు ముస్లిములే కారని మరొకరనేవారు. కనుక సభలో పాల్గొని వాస్తవము తెలుసుకోవాలని నేను నిర్ణయించుకున్నాను. అహ్మదియ్య జమాఅత్ సభ్యులు మంచి నాగరికులు, అందరి కంటే గొప్ప నిజమైన ముస్లిములు అని సభలో పాలొన్న తరువాత నేను తెలుసుకున్నాను. ఆ తరువాత నా ఉపన్యాసముల గురించి వారిట్లనిరి. వీటిలో ఆంహజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీసుల ప్రస్తావన జరిగినది. శాంతి, భద్రత, సత్యము, ఉత్సాహము, ఆప్యాయతను సూచించిరి. అల్లాహ్ దయ వలన తన వైపు వెళ్లే దారిని మాకు చూపెను. ఎందరో సేవకులు రాత్రింబవళ్లు మాకు విశ్రాంతి కల్పించి మమ్ములనరెంతో గౌరవించినందుకు వారు కృతజ్ఞతలు కూడ తెలిపినారు.

ఈ సారి సభ గురించి గత సంవత్సరముల కంటే ఎక్కువ మీడియాలో కవరేజ్ లభించినది. ఇటు వైపు శ్రద్ధ కలుగుట అల్లాహ్ తఆలా ప్రత్యేక అనుగ్రహమే. అనన్య సంఖ్యలో నా వద్దకు వచ్చిన వాటిలోని నేనిప్పుడు ఈ కొన్ని ఉదాహరణలను చూపినాను. ఇంకా వచ్చును.

ఎమ్.టి.ఏ.ఆఫ్రికా, ఇతర చానళ్ల ద్వారా ఆఫ్రికాలో కూడ కవరేజ్ లభించనది. జల్సా సాలానా యు.కె. ప్రసారాలను ఎమ్.టి.ఏ.ఆఫ్రికా ఇటర్నేషనల్ ద్వారా మొదటి సారి చూపించెను. తూర్పు, పశ్చిమ ఆఫ్రికా నుండి వందల సంఖ్యలో ప్రజలు శుభాకాంక్షల సందేశము పంపినారు.

అల్లాహ్ తఆలా శుభముల పరిధి దిన దినము విస్తృతమగుచున్నది. కనుక అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలిపే మన పరిధి కూడ విశాలము కావలెను. తద్వారా لَأَزِيدَنَّكُمْ నకు వారసులగుదుము. అల్లాహ్ తఆలా మన బహుమానములను మరింత పెంచుగాక! సభలో పాల్గొన్న ప్రతి అహ్మదీయె గాక ప్రపంచములో చూచిన ప్రతి అహ్మదీ అల్లాహ్ తఆలాకు ఎంతో అధికముగా కృతజ్ఞతలు తెలుపుటకు ప్రయత్నించవలెను. ఇందుకు ఏకైక మార్గము అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించుటయే. అందరిని అల్లాహ్ తఆలా ఇందుకు అనుగ్రహించుగాక! (ఆమీన్)

❀❀❀

BOOK POST (PRINTED MATTER)

To,

..................................................................

..................................................................

..................................................................